ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -299 పేజీలు - 08 వెల - 04/- శనివారం13 సెప్టెంబర్ 2025

# మళ్ళీ వచ్చేది మేమే

## మోదీ నాలుగోసారి ప్రధాని అవుతారు


### అమరావతిలో నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో చంద్రబాబు






- రానున్న దశాబ్దకాలంలో మారనున్నరూపురేఖలు
- ఖఠిన చర్యలతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాం
- మెడికల్ కాలేజీలపై జగన్ అబద్ధాలు చెబుతున్నారన్న చంద్రబాబు
- నిర్మించకుండానే నిర్మించామని ప్రచారం చేసుకున్నారని విమర్శ
- తాము అమలు చేసేది పీపీపీ విధానమేనని స్పష్టీకరణ
- కాలేజీల నిర్వహణ ప్రభుత్వానిదేనని హామీ

**అమరావతి సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** భారతదేశానికి నాలుగోసారీ ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగు తాయని ఆయన అన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది.



### ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

# ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ప్రముఖులు
- ఇటీవలి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై గెలుపు
- మహారాష్ట్ర గవర్నర్ పదవికి నిన్ననే రాజీనామా
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి కీలక పదవికి ఎంపిక

2లో.

### దక్షిణ భారత కుంభమేళాగా

# గోదావరి పుష్కరాలు

- గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు
- తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు
- పుష్కరాలపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు- చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు- పుష్కరాల ఏర్పాట్లు-, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. మిగతాది 2లో...

# లిక్కర్ కేసుతో సంబంధం లేదు

### తనకు లిక్కర్ అంటేనే పడదన్న చెవిరెడ్డి



**విజయవాడ సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి ::** విజయవాడలో కోర్టు వద్ద మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హల్‌చల్ చేశారు.. ఏపీ మద్యం స్కాం కేసులో అరెస్ట్ అయిన ఆయన.

### మూడు రాజధానులు కాదు..

# వికేంద్రీకరణ అన్నాం

- విజయవాడ-గుంటూరు మధ్య రాజధానితో ఖర్చు తగ్గుతుంది
- మాయాబజార్‌తో కోటరీ జేబులు నింపే పనిలో చంద్రబాబు
- రాజధానిపై మాట మార్చిన వైకాపా నేత సజ్జల



2లో.

# 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తాం

- ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా
- రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతాం
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**కాకినాడ సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు. శుక్రవారం కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది కంటే రూ.3500 కోట్లు- అదనంగా ఖర్చు చేయబోతున్నట్లు- చెప్పారు. అంచనాలకు మించి సూపర్‌ఫైన్ రకం ఈ ఏడాది మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు



# ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు

- మార్పులు, చేర్పులపైనా ప్రజాభిప్రాయ సేకరణ
- ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నివేదిక సమర్పణ




2లో.

# ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు యోచన

### తెలుగు సినిమా గ్లోబల్ అవుతోందన్న పవన్ కళ్యాణ్

2లో.



# మళ్ళీ వచ్చేది మేమే మోదీ నాలుగోసారి ప్రధాని అవుతారు

**(మొదటి పేజీ తరువాయి)**
ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నానని అన్నారు.

## మెడికల్ కాలేజీలనిర్వహణ ప్రభుత్వానిదే

ఏపీలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు స్పందించారు. తాము మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానంలోనే ముందుకు వెళుతున్నామని, దీనివల్ల ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. నిర్వహణ బాధ్యతలు పూర్తిగా ప్రభుత్వానివే ఉంటాయని, వైద్య విద్యార్థులకు గానీ, రోగులకు గానీ ఎలాంటి ఇబ్బంది రానివ్వబోమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఎవరు బెదిరించినా భయపడే పరిస్థితి లేదని, ప్రభుత్వం తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు వైసీపీ అధినేత జగన్ పై మండిపడ్డారు. మెడికల్ కాలేజీలు నిర్మించకుండానే, అన్నీ పూర్తి చేశామని జగన్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, ప్రభుత్వ విధానాలపై స్పష్టత ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.




గత ప్రభుత్వ పాలనను విమర్శిస్తూనే, తమ హయాంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు గుర్తుచేశారు. "ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో ఎనిమిదేళ్లు కరవు ఉండేది. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లాను మేం అభివృద్ధి చేసి చూపించాం. నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరచడం, హార్టికల్చర్‌ను ప్రోత్సహించడం వల్లే ఇవాళ ఆ జిల్లా జీఎస్‌డీపీలో గోదావరి జిల్లాలను మించిపోయింది" అని వివరించారు. కేవలం వృథాగా పోయే నీటిని మాత్రమే బనకచర్ల కాలువలకు వినియోగిస్తామని కూడా ఆయన స్పష్టం చేశారు.

# ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు యోచన

### తెలుగు సినిమా గ్లోబల్ అవుతోందన్న పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటు-డు పవన్ కల్యాణ్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎస్‌డీ) కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్‌డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని చెప్పారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎన్ఎస్‌డీ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలుతుందని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు- చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. క్యాంపస్ ఏర్పాటు-పై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని తెలిపారు.

# మూడు రాజధానులు కాదు.. వికేంద్రీకరణ అన్నాం

### రాజధానిపై మాట మార్చిన వైకాపా నేత సజ్జల

అమరావాతి **సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** రాజధాని అమరావతిపై వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. మూడు రాజధానులని అనలేదని, వికేంద్రీకరణ గురించే మాట్లాడామని మాట మార్చారు. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే ఖర్చు తక్కువ అవుతుందన్నారు.. అయితే, ఇంతకు ముందు అమరావతిని రాజధానిగా తీసేస్తామని మేం అనలేదన్నారు.. అమరావతిని కలుపుకొని ఢీసెంట్రలైజ్ అన్నాం.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అన్నాం.. మూడు రాజధానులు అని తప్పుడు ప్రచారం చేశారన్నారు.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే శాశ్వత పరిష్కారం అవుతుందున్నారు.. చంద్రబాబు తాను, తన కోటరీ జేబులు నింపుకునే ఆలోచన చేస్తున్నారు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు.. అమరావతిని మాయా బజారులాగా కట్టాలని అంటే లక్షల కోట్లు ఖర్చు అవుతుంది.. రాష్ట్రం భరించలేనంత ఖర్చు రాజధానికి అవుతుంది.. చంద్రబాబు రాజధానిని అప్పులు పాలు కాకుండా చూడాలని సలహా ఇచ్చారు. కేంద్రం రాజధానికి డబ్బు ఇస్తే ఎవరికి అభ్యంతరం లేదు.. కానీ, చంద్రబాబు లోను తీసుకోని రాజధాని కడుతున్నారని విమర్శించారు సజ్జల.. అమరావతిని జగన్ అభివృద్ధి చేశారన్న ఆయన... మేం పరిపాలన రాజధాని విశాఖ, న్యాయ రాజధాని కర్నూల్ అనుకున్నాం.. కానీ, మేం అనుకున్నది జరగలేదు.. అమరావతి ప్రాంతంలో రాజధాని కంటిన్యూ అవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు.. అయితే, రాజధాని నిర్మాణం చంద్రబాబు చేతిలో ఉంది.. రాజధాని పూర్తి కాకపోతే వేరే ఆలోచన వచ్చే అవకాశం ఉందన్నారు.. మరోవైపు, రాజధాని మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు సజ్జల.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే మహా నగరం తయారు అవుతుంది.. 500 ఎకరాల్లో రాజధాని సరిపోతుందని వైఎస్ జగన్ గతంలోనే చెప్పారు.. ఈ ప్రాంతంలో ఇప్పటికే పశ్చిమ బైపాస్ అందుబాటులో ఉంది.. తూర్పు బైపాస్ కూడా అందుబాటు-లోకి వస్తుంది.. దగ్గరలోనే బందరు పోర్టు కూడా ఉంది.. ఇటువైపు అయితే త్వరగా ఒక మహానగరం రెడీ అవుతుందన్నారు సజ్జల.. చంద్రబాబు ఇప్పుడు మళ్లీ ల్యాండ్ పూలింగ్ అంటున్నారు.. చంద్రబాబు లాండ్ పూలింగ్ అంటే అనుమానాలు వస్తున్నాయన్నారు సజ్జల.. లక్షల ఎకరాలు తీసుకుని ఏం చేస్తారు..? అని ప్రశ్నించారు.. రాజధాని కంటిన్యూ చేయడం చంద్రబాబు చేతిలోనే ఉందన్నారు.. రాజధాని పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఆలోచనలు రావు.. రాజధాని కాకపోయినా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం అన్నారు వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి..

# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

**నంద్యాల సెప్టెంబర్ 12:**
మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యానాయుడు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాజీనామా చేసిన తర్వాత ధన్‌ఖడ్ బహిరంగంగా కనపడడం ఇదే తొలిసారి. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా బరిలోకి దిగిన రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయన గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్‌గా గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.
చిన్న వయసులోనే ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులైన రాధాకృష్ణన్, తన 16వ ఏటనే



రాజకీయాల్లోకి ప్రవేశించారు. తమిళనాడు బీజేపీలో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తన అనుచరులు ఆయన్ను 'తమిళనాడు మోదీ' అని పిలుచుకుంటారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన జార?ండ్ గవర్నర్‌గా, తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ సేవలు అందించారు.





# లిక్కర్ కేసుతో సంబంధం లేదు

**(మొదటి పేజీ తరువాయి)**
అప్పటి నుంచి కోర్టుకు తీసుకొచ్చిన ప్రతీసారి.. ఏదో హల్ చల్ చేస్తూ వస్తున్నారు.. అయితే, తాను ఏ తప్పు చేయకపోయినా కేసు నమోదు చేసి జైల్లో పెట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. మీడియాలో కూడా ఇష్ట రీతిన అసత్య వార్తలు రాస్తున్నారని.. వారిపై న్యాయపోరాటం చేస్తానన్నారు చెవిరెడ్డి.. తానెప్పుడూ మద్యం వ్యాపారం చేయలేదని.. మద్యం నుంచి ఒక్క రూపాయి ఆదాయం కూడా ఆశించలేదని.. ప్రమాణానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.. మనసా వాచా కర్మణా లిక్కర్ జోలికి ఎప్పుడు పోలేదు.. లిక్కర్ కేసుతో నాకు సంబంధం లేదని పేర్కొన్నారు. నేను ఏడో తరగతి చదివేటప్పుడే మా నాన్న తాగుడు వల్ల మా అమ్మ ఆత్మహత్య చేసుకుంది.. ఇదే తాగుడు వల్ల మా నాన్న చనిపోయాడు.. తాడుగుతోనే మా తమ్ముడు చనిపోయాడు.. దాంతో.. నేను లిక్కర్‌ను ద్వేషిస్తాను.. లిక్కర్ జోలికి పోను అన్నారు చెవిరెడ్డి.. చిన్నప్పటి నుంచి ఇది ఉద్దేశంతో ఉన్నాను.. లిక్కర్ ని ద్వేషించే నన్ను లిక్కర్ కేసులో అరెస్ట్ చేయడం నాకు బాధేసింన్నారు.. పత్రికల్లో విచక్షణారహితంగా అసత్యాలు రాస్తున్నారు..10 శాతం తప్పు చేస్తే 90 శాతం యాడ్ చేయండి.. కానీ, 100 శాతం యాడ్ చేయొద్దు అని సూచించారు.. మనసుకు బాధ వేస్తుంది.. అరెస్టు చేసినందుకు బాధ లేదు.. లిక్కర్ కేసులో అరెస్ట్ చేసినందుకు బాదేస్తుందన్నారు.. 13 ఏళ్లుగా వేద పాఠశాల నడుపుతున్న.. 160 మంది పిల్లలు చదువుతున్నారు. తాగుడు వ్యాపారం చేస్తే నైతికగా హక్కు కోల్పోతాం.. ఇది ధర్మం కూడా కాదన్నారు. ప్రతి మనిషి బతకాలంటే వ్యాపారం చేయాలి. నేను వ్యాపారం చేసుకుంటు-న్నాను.. లిక్కర్ తో సంబంధం ఉండి.. పెట్టు-బడి పెట్టినా.. ఆస్తులు అటాచ్‌మెంట్ కాదు స్వాధీనం చేసుకోండి అని సవాల్ చేశారు.. కానీ, లిక్కర్ తో సంబంధం లేకుండా మా వ్యాపారం మీద, మా కొడుకు మీద పడుతున్నారు.. ఇది న్యాయం కాదు.. దేవుడు ఉన్నాడు అన్నారు.. అయితే, ఏ తప్పు చేయకుండా నేను శిక్ష అనుభవిస్తున్నాను అన్నారు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి..

# ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు

అమరావతి **సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :**ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు వేగవంతమైంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలోపే ప్రభుత్వానికి నివేదికని ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం భావిస్తోంది. ఆ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకొనుంది. అయితే పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. రెండు మూడు జిల్లాల ఏర్పాటుతో పాటు- కొన్ని చోట్ల హద్దులు మార్చే అవకాశం ఉందని సమాచారం. వైస్సార్సీపీ హాయాంలో పరిపాలన సౌలభ్యం కోసం 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించారు. అయితే, ఇందులోని గందరగోళం ఉందని మార్పులు అవసరమని భావించింది ప్రస్తుత కూటమి ప్రభుత్వం. ఇందులో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు- మండలాలు గ్రామాల సరిహద్దులు పేర్ల మార్పు సర్దుబాట్లపై అధ్యయనానికి ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు- చేసింది. ఈ సబ్ కమిటీ- ఇప్పటికే ప్రజలు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించింది. అంతేకాకుండా వినతలను కూడా స్వీకరించింది. వీటన్నిటిపై త్వరలో ఉపసంఘం చర్చించి అసెంబ్లీ సమావేశాలకు ముందే ప్రభుత్వానికి నివేదికను ఇవ్వనుంది. కేంద్రం జనగణన చేయనున్నడంతో 2026 నుంచి 27 వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు పేర్లు మార్చేందుకు వీలుండదు. కాబట్టి, 2025 డిసెంబర్ 31 లోపు జిల్లాల పునర్విభజన హద్దుల్లో మార్పులు చేర్పులు పూర్తి చేసి అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు- చేయాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, ఎర్రగుణపాలం, దర్శి కలిపి ఐదు నియోజక వర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు- చేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది.అలాగే బాపట్ల జిల్లాలోని అద్దంకి నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజక వర్గాలని మళ్ళీ ప్రకాశం జిల్లాలో కలిపితే అక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఇక అమరావతి కేంద్రంగా కొత్తగా అర్బన్ జిల్లా ఏర్పాటు- ప్రతిపాదన కూడా ఉంది. రాజధాని పరిధిలోని 29 గ్రామాలు గుంటూరు జిల్లా మంగళగిరి, తాడికొండ నియోజక వర్గాల్లోకి వస్తాయి. వీటితో పాటు- పెదకూరుపాడు, నందిగామ, జగ్గయపేట నియోజక వర్గాలు భౌగోళికంగా అమరావతికి దగ్గరగా ఉంటాయి. వీటితో కొత్త అర్బన్ జిల్లా ఏర్పాటు చేస్తే ఐదు నియోజక వర్గాలు అయ్యే అవకాశం ఉంటుంది. ఇక గుంటూరు జిల్లాలోనూ గుంటూరు తూర్పు, పశ్చిమ, పత్తిపాడు, పొన్నూరు, తెనాలి కలిపి ఐదు నియోజక వర్గాలు అవుతాయి. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఉన్న గన్నవరం పెనమలూరు నియోజక వర్గాలని ఎన్టీఆర్ జిల్లాలో కలపొచ్చు. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ తూర్పు, పశ్చిమ, మధ్య, తిరువూరు, మైలవరం, గన్నవరం, పెనమలూరు సహా ఏడు నియోజక వర్గాలు అవుతాయి. కృష్ణా జిల్లాలో ఐదు నియోజక వర్గాలు ఉండే అవకాశం ఉంది.

# 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**
. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 40వేల పాఠశాలల్లో 4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు- తెలిపారు. రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతామన్నారు. శుక్రవారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, విసి ఎండి మనజీర్ జిలాని సమూన్లతో కలిసి పూర్వ ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ డియంలు, డిఎస్‌ఓలు, వ్యవసాయ, రెవెన్యూ, సహకార, మార్కెటింగ్, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో ప్రాంతీయ సమావేశం నిర్వహించి 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రణాళికపై చర్చించి లక్ష్యాలను నిర్ధేశిరచారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత యేడాది ఖరీఫ్ సీజను సేకరణలో తీసుకున్న మంచి ప్రణాళికలు చేపట్టామని రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి 48 గంటలలోపే చెల్లింపులు చేపట్టామని చెప్పారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో 7.67 లక్షల మంది రైతుల నుండి 12,557 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయడమే కాక గత ప్రభుత్వం రైతులకు బకాయిపెట్టి వెళ్లిన 1674 కోట్ల మొత్తాన్ని కూడా కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందన్నారు. 2025-26 ఖరీప్ ధాన్యం సేకరణలో గోనె సంచులు, రవాణా వాహనాల పరంగా ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు కార్యాచరణతో సంసిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటలు ముందే అక్టోబరు రెండవ వారానికే కోతకు వస్తున్నందున అన్ని జిల్లాలో ధాన్యం మార్కెటు--÷-క వచ్చేందుకు నాలుగైదు రోజుల ముందే సేకరణ కేంద్రాలను ప్రారంభించాలని, ఇందుకు సిబ్బందికి అవసరమైన పిపిసి కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని 1234 రైతు సేవా కేంద్రాలను, 691 రైసు మిల్లులను అనుసంధానం చేసి సేకరణ పక్రియను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. గత ఖరీఫ్ సీజనలో రాష్ట్రంలో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ చేసామని, అధిక దిగుబడుల అంచనా, కేంద్రం జారీచేసిన అదనపు కేటాయింపులతో 2025-26 ఖరీఫ్ సీజనులో రాష్ట్ర చరిత్రలో తొలి సారి అత్యధికంగా 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంను చేపట్టామన్నారు. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమగోదావరి జిల్లాలో 5 లక్షలు, బిఆర్ఏ కోనసీమ జిల్లాలో 3.50 లక్షలు, కాకినాడ జిల్లాలో 3 లక్షలు, ఏలూరు జిల్లాలో 4 లక్షలు వెరసి 19.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉమ్మడి గోదావరి జిల్లాలోనే సేకరణ జరగనుందని తెలిపారు.
??అలాగే కేంద్ర ప్రభుత్వం వరి సాధారణ రకాలకు 2369 రూపాయలు, ఏ గ్రేడ్ రకాలకు 2389 రూపాయలకు పెంచి మద్దతు ధరలను ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో రైతులను నుండి కొనుగోలు చేసిన ఫైన్ రకాల ధాన్యాన్ని 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల భోజన పథకానికి బియ్యంగా సరఫరా చేస్తున్నామని, ఈ ఖరీఫ్ సీజనులో రైతుల నుండి ఫైన్ రకాల ధాన్యం సేకరకణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారెంటీ-లను ఆ÷-లనైన్ ద్వారా సేకరిం చాలని మంత్రి తెలిపారు. సమావేశంలో తొలుత పౌర సరఫరాల సంస్థ విసి ఎండి మనజీర్ జిలాని సమూన్ ధాన్యం సేకరణ పక్రియను మరింత సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంస్థ రూపొందించిన ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆ÷-లనైన్ పోర్టల్ గురించి అధికారులకు వివరించారు. ఈ పోర్టల్లో రైతు సేవా కేంద్రాలు, సిబ్బంది, కొనుగోళ్లు చెల్లింపులు వాహనాలు వెబ్రైట్లు- మాయిశ్చర్ మీటర్లు, గోనెసంచులూ మిల్లులు ఫీడ్ బ్యాక్ తదితర సమాచారాన్ని పొందుపరచాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, తూర్పు గోదావరి జిల్లా డియం గణేశ్ కుమార్, ఏలూరు జిల్లా డియం పిఎస్ఆర్ మూర్తి ఆయా జిల్లాలలో 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణకు చేపట్టిన చర్యలను మంత్రి నాదెండ్లకి వివరించారు.

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

**(మొదటి పేజీ తరువాయి)**
గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు- మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు- రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు- అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు-ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు- అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

# సీతారాం ఏచూరి లేని లోటు కనపడుతుంది..!

**ప్రపంచ రాజకీయాల్లో, దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి ది ప్రత్యేక ముద్ర.**

**రాజ్యాంగం, లౌకిక విలువలు కాపాడటంలో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు.**

**ఘనంగా సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి..నివాళ్లు అర్పించిన సిపిఎం నాయకులు,కార్యకర్తలు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:** ప్రపంచ రాజకీయాల్లో, దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి ది ప్రత్యేక ముద్ర వేసుకున్న రాజకీయ నాయకుడిగాను, మంచి పార్లమెంటరియన్ గాను పేరు పొందారని పలువురు సిపిఎం నాయకులు అన్నారు.శుక్రవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతిని పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే ఎం డి గౌస్ అధ్యక్షతననిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసు రత్నం, సీనియర్ నాయకులు తోట మద్దులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ నాయక్,రూరల్ పార్టీ కార్యదర్శి వి. బాల వెంకట్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మౌలాలి,కమిటీ సభ్యులు జైలన్, సీనియర్ నాయకులు శంకరయ్య, రామరాజు తదితరులు పాల్గొని సీతారాం ఏచూరి కి నివాళ్లు అర్పించారు. అనంతరం ఏసురత్నం మాట్లాడుతూ సీతారాం ఏచూరి ప్రపంచ, దేశ రాజకీయాల్లో తనదైన చరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు జేఎన్టీయూలో విద్యార్థులను అందరిని కూడా కట్టి ప్రధాని ఇందిరా గాంధీ ఇంటికి వెళ్లి ఆమె చర్యలను ఎండగట్టిన ధైర్యశాలి సీతారాం ఏచూరని అన్నారు. దేశంలో ఉన్న సమస్యల పైన, రాజకీయ అంశాల పైన ఆయన చేసిన ఉపన్యాసాలను ప్రతిపక్షాలతో పాటు అధికార పార్టీకూడా ప్రశంసించడంతోపాటు, ఉత్తమ పార్లమెంటేరియన్ గా మెప్పు పొందారన్నారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్ ఆర్ సి సి ఏ ను తెచ్చిన సందర్భంలో దాన్ని వ్యతిరేకిస్తూ పార్లమెంటులో ఆయన మాట్లాడిన విధానం దేశంలో ఉన్న ప్రజలను హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా కదిలించడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు.




భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని పార్లమెంట్ లో వినిపించడం లో ను, భారత రాజ్యాంగాన్ని కాపాడటానికి ఆయన చేసిన కృషిని ప్రజలు, మేధావులు మర్చిపోలేరన్నారు. ప్రజల హక్కులను కాపాడటంలోనూ, ప్రజాస్వామ్య లౌకిక విధానాన్ని పరిరక్షించడం కోసం ప్రతిపక్షాలను ఏకం చేయడంలో సీతారాం ఏచూరి ప్రధాన భూమిక పోషించారన్నారు. ప్రస్తుత పరిస్థితితుల్లో సీతారాం ఏచూరి లేని లోటు కనబడుతుందని, ఫాసిస్టు మతోన్మాద చర్యలకు నిక్కచ్చిగా మాట్లాడిన ఆయన విధానాన్ని రాబోయే కాలంలో వామపక్ష, ప్రజాతంత్ర వాదులు ముందుకు తీసుకెళ్ళాలన్నారు.సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశనుండే వామపక్ష భావాలు కలిగిన వ్యక్తి గా ఉంటూ ఆనాడు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం లో చేరి మార్క్సిజమ్ లెనినిజమును ఆకలింపు చేసుకోని తన చివరి శ్వాస వరకు ఎర్ర జెండా నీడన ఓరీగారన్నారు. సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి గా పని చేస్తూ నేటి బిజెపి మతోన్మాద శక్తులకు అడ్డుకట్టు వేయాలంటే వామపక్ష, లౌకిక పార్టీలు అన్ని శక్తులు కలిసి పని చేస్తే నే ఫాసిస్టు, మతోన్మాద బిజెపికి అడ్డుకట్టు వేయొచ్చని నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరని అన్నారు.సీతారాం ఏచూరి చూపిన బాటలో పయనించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ నాయక్, సీనియర్ నాయకులు శంకరయ్య లు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆశయాలను పార్టీ శ్రేణులు ముందుకు తీసుకెళ్ళాలన్నారు. బీజేపీ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, హిందూ మతోన్మాద చర్యలను ఎండగట్టాలని అప్పుడే ఆయనకు పార్టీ శ్రేణులు ఇచ్చే నిజమైన నీవాళ్ళని వారన్నారు. కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సీతారాం ఏచూరికి నివాళ్లు అపించారు.సీఐటీయూ నాయకులు సుబ్బారావు, వీరసిన తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల కళారాధన క్విజ్ పోటీలలో.. విద్యార్థుల విశేష ప్రతిభ..!

**మాతృభూమికి కళార్చన 12 వ రోజు, డాక్టర్ రవి కృష్ణ క్విజ్ మాస్టర్ గా క్విజ్ పోటీల నిర్వహణ.**

**సీనియర్ క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన గుడ్ షెఫర్డ్, గురురాజా, రోటరీ ఇంగ్లీష్ మీడియం జట్లు.**

**శనివారం మూడవ తరగతి లోపు పిల్లలకు తెలుగు, ఆంగ్ల ,హిందీ భాషలలో కథ చెబుతా వింటారా, జూనియర్ క్విజ్, సీనియర్స్ కి స్పాట్ వక్తృత్వ పోటీలు.**




క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న డాక్టర్ రవి కృష్ణ, శ్రీకాంత్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు.



కళారాధన క్విజ్ పోటీ నిర్వహిస్తున్న దృశ్యం.



క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన గుడ్ షెఫర్డ్ జట్టుతో నిర్వాహకులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:**
కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ ల సంయుక్త నిర్వహణలో,రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో ఈ నెల 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా శుక్రవారం సీనియర్ విభాగంలో క్విజ్ పోటీలను రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించారు.
డాక్టర్ రవి కృష్ణ క్విజ్ మాస్టర్ గా, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీకాంత్, రవి ప్రకాష్ ల నిర్వహణలో జరిగిన ఈ క్విజ్ పోటీలో 6 పాఠశాలల నుండి ఐదు మందితో కూడిన జట్లు పోటీ పడ్డాయి. దేశ స్వాతంత్ర ఉద్యమ చరిత్ర, గాంధీజీ జీవితం, క్రీడలు, సాంస్కృతిక రంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, చరిత్ర, సాహిత్యం వంటి అంశాలపై 10 రౌండ్లలో మూడు గంటలపాటు సాగిన క్విజ్ పోటీలో విద్యార్థులు అబ్బురపరిచేలా సమాధానాలు చెప్పి ప్రతిభను చాటుకున్నారు.

**సీనియర్ క్విజ్ పోటీ విజేతలు:**
పోటాపోటీగా సాగిన ఈ క్విజ్ లో గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ,ద్వితీయ స్థానాలలో నిలవగా, రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తృతీయ స్థానం సాధించింది. కే ఎన్ ఎం పురపాలక పాఠశాల, చాణక్య స్కూల్, టేక్కే పురపాలక పాఠశాల జట్లు స్పెషల్ జ్యూరీ బహుమతులు సాధించారు.



సీనియర్ క్విజ్ పోటీలో ద్వితీయ స్థానం సాధించిన గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు.

**స్పాట్ డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులు**
మధ్యాహ్నం నిర్వహించిన స్పాట్ డ్రాయింగ్ పోటీలో, "దేశ రక్షణలో వీర జవాను లు వారి త్యాగనిరతి" అనే అంశం అప్పటికప్పుడు చెప్పగా జూనియర్, సీనియర్ విభాగాలలో 120 మంది విద్యార్థులు సృజనాత్మక ప్రతిభతో చిత్రలేఖనం చేశారు.
శుక్రవారం జరిగిన కార్యక్రమాల నిర్వహణలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, బదిరిశెట్టి శ్రీకాంత్, సీనియర్ సభ్యులు మేడం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



క్విజ్ పోటీలో తృతీయ స్థానం సాధించిన రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులతో నిర్వాహకులు

**శనివారం జరిగే పోటీలు**
శనివారం ఉదయం 10 గంటలకు జూనియర్స్ క్విజ్ పోటీలు, సీనియర్స్ కి స్పాట్ వక్తృత్వ పోటీలు, సబ్ జూనియర్ విభాగంలో తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషలలో కథ చెబుతా వింటారా అనే కథ చెప్పే పోటీలు నిర్వహిస్తారు.

# ఆర్ఎంపీలను డాక్టర్లుగా పరిగణించలేం..!

**కేవలం పరిమిత సేవలు మాత్రమే అందించాలి. చట్టాన్ని చట్టాన్ని అతిక్రమిస్తేఆర్.ఎం.పీలపై కఠిన చర్యలు అప్పవు.**

**-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా" ఆర్. వెంకటరమణ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 12:** బండి ఆత్మకూరు మండలం సంత జుటూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి మూడు రోజుల క్రితం ఆర్.ఎం.పి వైద్యుడైన పరశురాం వద్ద చికిత్స పొందగా, అధిక మోతాదులో ఇంజక్షన్లు ఇవ్వడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఘటనపై స్థానికుల నుండి పలువురు ఫిర్యాదులు రావడంతో జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారి ఆర్ వెంకటరమణ స్పందించారు. డీఎంహెచ్వో వెంకటరమణ మాట్లాడుతూ, "ఆర్.ఎం.పి అనే పదవీ వ్యవస్థ అసలే లేదు. వారిని డాక్టర్లుగా పరిగణించలేం. వారు ప్రథమ చికిత్స కేంద్రం (ఫస్ట్ ఎయిడ్ సెంటర్) పేరుతో మాత్రమే పరిమిత సేవలు అందించాలి. అయితే ఇంజక్షన్లు, సాలైన్ బాటిల్స్, యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ వంటివి వాడటం పూర్తిగా నిషేధం. నిబంధనలను ఉల్లంఘించిన వారికి కఠినమైన చర్యలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు.



సంత జుటూరులో జరిగిన ఈ ఘటనపై ఇప్పటికే విచారణ చేపట్టిన అధికార బృందం రిపోర్టు తయారు చేస్తుందని తెలిపారు. రిపోర్టు అందిన వెంటనే సంబంధిత ఆర్.ఎం.పి పై చర్యలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఆర్.ఎం.పీలు విధి నిర్వాహణలో తప్పులు చేస్తే వారి కేంద్రాలను సీజ్ చేసి, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తామని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. గతంలోనూ నందికొట్కూరు, కర్నూలు, నంద్యాల పట్టణాల్లో ఆర్.ఎం.పీలను అరెస్టు చేసిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేశారు.
ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. "అర్హత లేని వ్యక్తుల దగ్గర చికిత్స చేయించుకోవద్దు. అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రులు లేదా గుర్తింపు పొందిన వైద్యులను మాత్రమే సంప్రదించాలి. డబ్బులు వృధా కాకుండా, ప్రాణాలకు ముప్పు రాకుండా జాగ్రత్తపడాలి" అని అన్నారు.

# ప్రభుత్వ భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్.



**ఆంధ్ర ప్రగతి గడివేముల, మిడ్తూరు, సెప్టెంబర్ 12:** గడివేముల, మిడ్తూరు మండలాలలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ శుక్రవారం ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ.. గ్రీన్ కో సంస్థ వారు సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు భూమి కావాలని కోరడం జరిగిందన్నారు. దీంతో సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి గడివేముల మండలంలోని చనకపల్లి గ్రామం, మిడ్తూరు మండలాలలోని నాగలూటి గ్రామాలలో దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్డిఓ, తహసిల్దార్లతో కలిసి పరిశీలించారు. ఈ భూములకు సంబంధించి సర్వే నెంబర్ల వారీగా జాయింట్ కలెక్టర్ మ్యాపులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# కుక్కల వల్ల దోమల బెడద వల్ల ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు.

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:** నంద్యాల పట్టణంలో వీధి కుక్కల వల్ల దోమల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు. లక్ష్మీదేవి. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ. తెలియజేశారు అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ కనపడిన వారిని కరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నవి. వార్డులలో ప్రజలు తమ ఇండ్లకు పోవాలంటే వాహనదారులను పాదచారులను పరిగెత్తిస్తూ ఉంటాయి కింద పడుతూ గాయాలు అవుతుంటారు. మహిళలను వృద్ధులను చిన్నపిల్లలను విచక్షణారహితంగా కరుస్తూ ఉంటాయి. దీనిపైన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు పివి నగర్ దగ్గర డంపింగ్ యార్డ్ లో కుక్కల కుటుంబ నియంత్రణ కు ఆపరేషన్ హాల్ నిర్మించడం జరిగింది. కోటి రూపాయలకు పైగా ఖర్చు పెట్టడం జరిగింది కానీ అది ఇప్పుడు నిరుపయోగంగా ఉంది. అదేవిధంగా వార్డులలో నీ కాలువలలో పూడికలు తీయక దోమలు వృద్ధి చెంది అక్కడి వారిని కుట్టి డెంగ్యూ మలేరియా వ్యాధులతో అల్లాడుతూ ఉంటారు తూతూ మంత్రంగా మున్సిపల్ అధికారులు ఫాగింగ్ నిర్వహించడం జరుగుతుంది. మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలతో పన్నులు చెల్లించుకుంటారు కానీ అక్కడి సమస్యలు పట్టించుకోరు ప్రజా ప్రతినిధులు కూడా చొరవ చూపరు పట్టణ ప్రజలు దోమలతో కుక్కలతో అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ సమస్యలు పరిష్కరించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని అన్నారు.

# విద్యుత్ స్తంభం నిన్న... నేడు.



**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 12:** నిన్న వీచిన గాలుల వల్ల నేల వాలిన విద్యుత్ స్తంభాన్ని నేడు గుర్తించి వెంటనే విద్యుత్ శాఖ పునరుద్ధరించారు . మండలంలోని బొల్లవరం గ్రామంలోని కర్షకుల వరి పంట పొలాల్లో నిన్న నేల వాలిన ప్రధాన విద్యుత్ స్థంభం నేల వాలింది అని ప్రమాదం పొంచి ఉందని స్థానిక రైతులు విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డికి శుక్రవారం ఉదయం తెలియజేయడంతో అప్రమత్తమైన ఏ ఈ తమ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వ్యవసాయ అవసరాల కోసం సరఫరా చేసే త్రీ పేజ్ విద్యుత్ సరఫరాలను నిలుపుదల చేసి వెంటనే విద్యుత్ స్తంభాన్ని యధా స్థానంలో ఏర్పాటుచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సహాయ సహకారాలతో సమాచారం అందించిన కొన్ని గంటల్లోనే స్థానిక విద్యుత్ శాఖ లైన్మెన్ భాస్కర్, అనిల్ విద్యుత్తు లైను పునరుద్ధరించి విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఏఈ తో పాటు విద్యుత్ శాఖ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# రైల్వే కాంట్రాక్టర్ కు జరిమాన.



**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 12:** రైల్వే కాంట్రాక్టర్ కు మైనింగ్ అధికారులు జరిమానా విధించినట్లు విశ్వాసనీయ సమాచారం. మండలంలోని అంకిరెడ్డి చెరువు నుండి అక్రమంగా ఎర్రమటి తరలిస్తూ ఉండడంతో మహానంది పోలీసులు దాడులు నిర్వహించి ఎర్ర మట్టి తరలిస్తున్న 6 టిప్పర్లను సీజ్ చేసి మైనింగ్ శాఖకు గత 6 రోజుల క్రితం అప్పగించడం జరిగింది. రైల్వే పనుల్లో భాగంగా నంద్యాల గిద్దలూరు మార్గంలో డబుల్ ట్రాక్ నిర్మాణం కోసం అంకిరెడ్డి చెరువు నుండి మట్టిని 4 టిప్పర్ల ద్వారా తరలించడానికి సంబంధిత శాఖ అధికారులు అనుమతులు మంజూరు చేసినట్లు తెలుస్తుంది. కానీ అనధికారికంగా ఆ కాంట్రాక్టర్ మరో ఆరు టిప్పర్లను ఏర్పాటు చేసుకొని అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. రెవెన్యూ శాఖ వర్గాలు లెక్కల ప్రకారం 4 టిప్పర్లకు మాత్రమే అనుమతులు ఉన్నాయని సమాచారం. పోలీసుల దాడులతో రైల్వే కాంట్రాక్టర్కు జరిమానా విధించారు అన్న విషయం బయటికి పొక్కడం చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. దాదాపు 3 లక్షల రూపాయలు జరిమాన విధించార లేక ఆ పైనే విధించారు అనేది సంబంధిత అధికారులు బహిర్గత పర్చాల్సి ఉంది. కానీ ఈ విషయం కాంట్రాక్టర్ కానీ అటు మైనింగ్ అధికారులు కానీ బయటికి వెల్లడించకుండా గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం సీజ్ చేసిన వాహనాలు మహానంది పోలీస్ స్టేషన్ ముందు దర్శనమిస్తున్నాయి.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా

# వై.నాగేశ్వరరావు నియామకం.

**- వైఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకుంటే పదవులు. -నా జన్మలో మరచిపోలేని రోజు.**

**- వైఎస్ కుటుంబానికి,శిల్పా కుటుంబానికి ధన్యవాదాలు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:** పార్టీలు ఏదైనా నమ్ముకున్న పార్టీలో పదవులు ఆశించకుండా సేవ చేసే ప్రతి కార్యకర్తల కు పార్టీలో పదవులు లభిస్తాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నీ అభిమానించే అభిమానులు ఆయన మన మధ్యలో లేకపోయినా నేటికి గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తారు.చిరునవ్వులు చిందిస్తూ చిన్న కార్యకర్తను సైతం నేను ఉన్నానంటూ భరోసా కల్పించేవారు.సమస్య ఆయనకు ఎదురొచ్చినా...ఆయనకు సమస్య ఎదురొచ్చినా సమస్య పడిపోవాల్సిందే.అలాంటి నాయకుడిని 25 ఏళ్లుగా గుండెల్లో పెట్టుకొని ఆ కుటుంబానికి వీరాభిమాని వై.నాగేశ్వర రావు కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల అధ్యక్షులుగా పార్టీ ఆదేశాలు ఇచ్చింది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి నాగేశ్వర రావు ఆ కుటుంబానికి వీరాభిమాని అయ్యారు.వీరాభిమాని కావడంతో ఆయనను అప్పట్లో కలిసి కరచాలనం తీసుకున్నారు.నటి నుంచి నేటివరకు పదవులను ఆశించకుండా ఆ కుటుంబంలో ఎవరు రాజకీయాల్లో చేరినా కార్యకర్తగా వారి విజయానికి సైనికుడిలా పనిచేశారు.2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన శిల్పా మోహన్ రెడ్డి కోసం వార్డు,వార్డ్ తిరిగి ప్రచారం చేశారు.విధి వక్రీకరించి పావురాల గుట్టలో హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్సార్ దుర్మరణం కావడంతో నాగేశ్వర రావు మనసు కలచివేసింది.ఆయన మరణం జీర్ణించుకోలేక కొద్ది రోజులు బయటకు రాకుండాశిలోన మదన పడ్డారు.రాజకీయం,పాత్రికేయుడిగా,విద్యా సంస్థల అధినేతగా ఉన్న ఆయన మనసు గట్టిచేసుకొని వైఎస్సార్ కుమారుడు జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేశారు.2014 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున భూమా నాగిరెడ్డి నిలబడడంతో ఆయన విజయానికి సైతం ప్రచారాల్లో పాల్గొన్నారు.శిల్పా తనయుడు శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం,2019 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధించారు.ఆ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయడంతో భారీ విజయం శిల్పా రవి దక్కింది.అయిదు ఏళ్ళు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ఏ నాడు పదవులు కావాలని కోరలేదు.పార్టీని నమ్ముకుంటే పదవులు వస్తాయని గట్టిగా నమ్మాడు.నమ్మకాన్ని వమ్ముచేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ప్రకటించడంతో నమ్ముకున్న పార్టీ నమ్ముకున్నవారికి పదవులు ఇస్తుంది అనేందుకు ఇది ఒక ఉదాహరణ.ఈ సందర్భంగా నాగేశ్వర రావు కె.ఎస్.కె.న్యూస్ తో మాట్లాడుతూ పార్టీలో నమ్ముకున్నందుకు వైఎస్సార్ కుటుంబానికి,శిల్పా మోహన్ రెడ్డి, శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు.నా జన్మలో మరచిపోలేని రోజుగా అభివర్ణించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:**
నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ కో-ఆపరేటివ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా 18 వ వార్డుకు సంబంధించిన పోలేరు మాధవి అను పేషెంటుకు 6 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగినది.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనం అన్నారు. ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి పోలేరు మాధవి అను పేషెంటుకు 6 లక్షల రూపాయలు చెక్కు రూపంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎన్జీవోఎస్ కాలనీ ప్రజలు మాట్లాడుతూ గత ప్రభుత్వములో కొంతమంది హౌసింగ్ బోర్డు కు సంబంధించిన సర్వే నంబర్ వేసి బేతంచెర్ల రిజిస్టర్ ఆఫీస్ నందు ఫేక్ రిజిస్టర్లు చేపించడము జరిగినదని .ఈ విషయాన్ని మీడియా బహిర్గతం చేయడం వలన మున్సిపాలిటీ వారు ఫేక్ రిజిస్టర్ లను ఒక్కటి మాత్రమే నిషేధము చేయకుండా హౌసింగ్ బోర్డ్ కు సంబంధించిన మొత్తం సర్వే నంబర్లు అన్నింటిని నిషేధం లిస్టులో పెట్టడం జరిగినదని. దీనివలన హౌసింగ్ బోర్డు నందు క్రయవిక్రయాలు గాని బ్యాంకులో లోన్లు తీసుకోవడం గానీ పూర్తిగా నిలిచిపోయినవని .దీనివలన చాలామంది ప్రజలు ఇబ్బంది పడడం జరిగినదని .ఈ విషయాన్ని విశ్రాంత బ్యాంకు అధికారి రామకృష్ణ టీచర్ మురళి ఎస్బిఐ అధికారి కేశవ్ హౌసింగ్ బోర్డ్ కృష్ణారెడ్డి తోటరామయ్య మొదలగు కొంతమంది యూనియన్ గా ఏర్పడి మంత్రి గారి దృష్టికి తీసుకొని పోయినప్పుడు ఆయన స్పందించి కలెక్టర్ కి మున్సిపల్ కమిషనర్ కి పలు పర్యాయములు ఫోన్లో ద్వారా సంప్రదించి నిషేధపు లిస్టులో నుంచి తీసివేయాలని చెప్పడం జరిగినదని వారి పట్టుదలవలన అతి కొద్ది కాలంలోనే నిషేధం లిస్టులో నుంచి తీసివేయడం జరిగిందన్నారు. హౌసింగ్ బోర్డ్ లో సొంత ఇండ్లను నిర్మించుకుని నివసిస్తున్న ప్రజలందరూ సంతోషాన్ని వెలిబుచ్చుతూ కృతజ్ఞతగా ఆయనకు అభివందనలు తెలియజేస్తూ వారిని సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమమునందు జేవియర్ ఫంక్షన్ హాల్ కమిటీ మెంబరు శ్రీ మనియార్ ఖలీల్ కి స్టేట్ మైనార్టీ బోర్డు డైరెక్టరు పదవి లభించుటవలన వారిని సొసైటీ ప్రెసిడెంట్ నారాయణ వైస్ ప్రెసిడెంట్ తోటరామయ్య సెక్రటరీ కరీముల్లా మరియు కమిటీ సభ్యులు అందరూ కలిసి సన్మానించడం జరిగింది.
18 వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి కొన్ని సమస్యలు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది.స్టేట్ బ్యాంక్ కాలనీ నుంచి ఎన్జీవోస్ కాలనీకి హౌసింగ్ బోర్డ్ కు రావడానికి పీజీ కాలేజ్ దగ్గర బ్రిడ్జి చాలా తగ్గులో ఉన్నది అక్కడ తరచుగా ప్రమాదాలు కూడా జరుగుతూ ఉన్నాయి. ఆ బ్రిడ్జిని ఎత్తు పెంచి పెద్దదిగా చేయాలని ఇరువైపుల రైలింగ్ వేయాలని కోరడం జరిగినది మరియు పాములేటి ఆశ్రమం దగ్గర శ్యామకాలువ కట్టమెంబడి హౌసింగ్ బోర్డ్ ఇండ్లు కలవు అక్కడ సీసీ రోడ్డు నిర్మించాలని అడగడం జరిగినది అక్కడే గత ప్రభుత్వంలో కట్టకి ఇటువైపు నుంచి అటువైపు వెళ్లడానికి వాకర్స్ బ్రిడ్జి కి శంకుస్థాపన చేయడం జరిగినది శంకుస్థాపనతోనే ఆగిపోయినదని .గత పాలకులు దాన్ని పూర్తి చేయలేదని. దయచేసి ఆ బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ వాకర్స్ అసోసియేషన్ వాళ్లు కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది . పీజీ కాలేజ్ దగ్గర కొన్ని సంవత్సరాల నుంచి 2311 సర్వే నెంబరు నందు బీద ప్రజలు స్థలాలు తీసుకొని ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నారని కానీ అది నిషేధం లిస్టులో ఉన్నదని క్రయవిక్రయాలు జరగడం లేదని , మున్సిపాలిటీ వాళ్ళు ఇల్లు నిర్మించడానికి పర్మిషన్ ఇవ్వడం లేదు అనే విషయం కూడా మంత్రిగారికి చెప్పడం జరిగినదని . వీటన్నింటిని మంత్రి ఫరూక్ గారు సావధానంగా స్వీకరించి తగిన పరిష్కారం చూపిస్తానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల పట్టణ టిడిపి అధ్యక్షులు , డైరెక్టర్ మనియార్ ఖలీల్ , విశ్వనాథ రెడ్డి ,వార్డు ప్రజలు, 18వ వార్డు ఇన్చార్జి శ్రీ తోటరామయ్య టిడిపి నాయకులు రామిరెడ్డి , శ్రీకాంత నాయుడు, పెన్షనర్స్ మాజీ అధ్యక్షులు తోట రాజగోపాల్ , మాజీ బ్యాంకు అధికారి రామకృష్ణ మిలిటరీ మహేష్, డివిఎస్ కృష్ణారెడ్డి సొసైటీ ప్రెసిడెంట్ నారాయణ , దామోదర్ మహేష్, వెంకటేశ్వర్లు, చలపతి, మల్లేష్, సత్తార్, భాస్కర్ రావు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సదాచారులైన సమాజ నిర్మాణం ఎంతో అవసరం.

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి. -ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**





**ఆంధ్రప్రదేశ్ జూపాడుబంగ్లా సెప్టెంబర్ 12:**
సదాచారులైన సమాజ నిర్మాణంతో గ్రామంతో పాటు దేశం సర్వాంగీన ఉన్నతిని సాధిస్తుందని, గుడి - బడి ఈలక్ష్య సాధన కోసమే నిరంతరం పనిచేయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో మండ్లెం గ్రామంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా గోమాతతో ఊరేగింపుగా హరినామ సంకీర్తనలతో ఆలయానికి చేరుకున్నారు. మూడు రోజులపాటు స్థానిక భజన మండలి భజనలు, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.ఈ కార్యక్రమంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం ధర్మకర్త పొలిమేర హనుమంతరావు, ధర్మ ప్రచారమండలి సభ్యులు పన్నంగి రామచంద్రుడు, అంబటి శివశంకర రెడ్డి, అర్చకులు మాకం కుమారస్వామి, శివమణి, విశ్వనాథం నారాయణ, కృష్ణయ్య, గానుగ శంకరయ్య, శ్రీ రామేశ్వర రెడ్డి, బాలమ్మ, పార్వతిదేవి, మల్లికాదేవి, రోశమ్మ సుంకులమ్మ, శేషమ్మ, మణి, పద్మావతమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పణ.



**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 12:** మహానంది క్షేత్రంలో జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలకు పట్టు వస్త్రాలను హైదరాబాద్ కు చెందిన వారణాసి రామ్మోహన్ ఆయన సతీమణి విజయలక్ష్మి దంపతులు పట్టు వస్త్రాలను శుక్రవారం సమర్పించినట్లు ఆలయ సూపరింటెండెంట్ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి క్షేత్రంలో జరిగే శరన్నవరాత్రి మరియు మహాశివరాత్రి ఉత్సవాలకు పట్టు వస్త్రాలను పైన పేర్కొన్న దాత పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నట్లు వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు . క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను శాస్త్ర యుక్తంగా, ఘనంగా ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నాగేశ్వర శర్మ, ఆలయ ఉపప్రధాన అర్చకులు శంకరయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వాహన మిత్ర 25000 ఇవ్వాలి.

**ఏఐటియుసి డిమాండ్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వాహన మిత్ర 25 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక హక్కులరిస్తున్న జీవో నెంబర్ 21,31 రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఏఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమన శ్రీనివాసులు డి. శ్రీనివాసులు ఆటో యూనియన్ నాయకులు అన్నారు.. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో సమావేశంలో సుంకయ్య మాట్లాడుతూ.. శ్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు వలన ఆటో కార్మికుల జీవనం రోడ్డులో పడిందని గిట్టుబాటు కాక ఆటోల బ్యాంకు ఈఎంఐలు కూడా కట్టుకోలేని పరిస్థితిలో కుటుంబ పోషణ కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటితోపాటు ఆటో కార్మికుల పైన అనేక పెనాల్టీలు రోడ్ టాక్స్ పోలీస్ ఆర్టీవోల ఇబ్బందులు తట్టుకోలేక తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు భాగంగా అసంఘటితరంగా కార్మికులైన ఆటో కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్య వైద్యం ప్రభుత్వమే స్థలం ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆటో కోసం తీసుకున్న ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకు లోన్స్ అప్పులన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వాహనాలకు ఎఫ్సీ చేసే అధికారం ప్రవేట్ ఏజెన్సీలకు రద్దుచేసి ప్రభుత్వమే వాహనాల పర్మిట్ చెకప్ చేయాలని డిమాండ్ చేశారు కార్మిక సంఘాలతో ఇప్పటికైనా చర్చించి పరిష్కరించకపోతే ఈనెల 15వ తేదీన ఆటో కార్మికులు రోడ్లమీదకు వచ్చి ఆందోళనకు సిద్ధమవుతున్నారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక తెలియజేశారు. ఈ సమావేశంలో ఆటో కార్మిక నాయకులు బండి శ్రీనివాసులు చౌదరి శ్రీనివాసులు బాల వెంకటేశ్వర్లు గోకారి జిలాని సుశీలమ్మ పాల్గొన్నారు.

# ఆత్మహత్యల నివారణ -సామాజికంగా ప్రతి ఒక్కరి భాధ్యత.

**మానసిక వత్తిడికి గురైన వ్యక్తిని ఒంటరిని చెయ్యకండి.**

**సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**




పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 12:** ప్రస్తుత ఆధునిక యుగంలో సెన్సిటివ్ , పూర్తి స్థాయిలో ఆత్మ స్థైర్యం లేకపోవుట కారణంగా అత్మహత్యలు పెరిగిపోతున్నాయి. అవతల వ్యక్తిని అవహేళన చెయ్యటం, కించపరిచి మాట్లడటం, చిన్నచూపు చూడటం చెయ్యరాదు.ఎదుటి మనిషికి మనోధైర్యాన్ని ,ఆత్మ స్థైర్యాన్ని అందించి మనం జీవిస్తూ ఇతరులను జీవించేట్టు చెయ్యటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పెర్కోన్నారు.సమాజంలో కొన్ని సమస్యలు వచ్చాయని, పరీక్షల లో ఫెయిల్ అయినవారు,ప్రేమలో ఫెయిల్ అయినవారు, భార్యభర్తల మధ్య విభేదాలు, అప్పుల బాధల వలన, మానసిక వత్తిడి తో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎవరి సమస్య వారికి బరువుగా ఉంటుంది. సమాజంలో ఒకరి సమస్య ఇంకోకరికి తేలికగా ఉంటుంది. అయితే ఇటువంటి సమయంలో బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు సమస్యను వారికి వివరించడం ద్వార మానసిక వత్తిడి తగ్గించి ఆత్మస్థైర్యన్ని ఇవ్వవలసిన అవసరం ఎంతైన ఉంటుందని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.కొన్ని లక్షణాలు ఒంటరిగా ఉండటం ,నిద్ర రాకపోవడం ,మనసు ఆందోళన చెందటం, వింత ప్రవర్తన , మిత్రుల వద్ద జీవితం పై విరక్తి చెందినట్లు మాట్లాడడం, చనిపోతానని చెప్పడం ,చెప్పిన పని చెయ్యలేక పోవడం , నిరాశ నిస్పృహల తో ఉండటం లాంటి మొదలగు లక్షణాలు కన్పించిన వెంటనే మానసిక వైద్యనిపుణుల దగ్గరికి తీసుకెళ్ళి తగిన చికిత్స మరియు కౌన్సిలింగ్ ఇప్పించి వారి జీవితాలను కాపాడాలి.లికొన్ని జాగ్రత్తలులిముఖ్యంగా మానసిక కుంగుబాటుకు గురైన వ్యక్తిని మిత్రులుగాని కుటుంబసభ్యులు గాని గమనిస్తుండాలి.సమస్యలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యుల తో చర్చించుకొని పరిష్కరించు కోవాలి. విద్యార్థులకు ప్రతి విద్యాసంస్థ లో మానసిక వ్యక్తిత్వ వికాసం గురించి ఉపాధ్యాయులచే క్లాసులు ఇప్పించాలి. దినచర్యలో యోగ వ్యాయామాలు, ధ్యానం చెయ్యాలి. పిల్లలతో కూడ చేయించాలి .యోగ చెయ్యడం వల్ల మంచి ఆరోగ్యం తో పాటు శారీరక శాంతి ,ఆత్మ శాంతి ,మానసిక శాంతితో పాటు మనో ధైర్యంతో మనస్సు ఉత్సాహంగా ఉంటుంది.అలాగే ఆత్మహత్యలపై మన దేశంలోని అన్ని స్వంచ్చంద సేవ సంస్థలు, అన్ని ప్రజాసంఘాలు, అధికారులు అందరు కలిసి మనోధైర్యాన్ని పెంపొందించెందుకు అవగాహణ కల్పించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# నంద్యాల కూటమినేతల మధ్య విభేదాలు..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి కలిసోస్తాయా..?

- మున్సిపల్ ఎన్నికల్లో నేతలు అందరూ కలిసి పనిచేస్తారా.?
- కూటమి ప్రభుత్వం విజయానికి సహకరించిన నేతలు ఎక్కడా.?
- ఎన్నికల్లో అందరూ కలిసి పనిచేశారు...
- పదవి వచ్చిన తర్వాత నేతలను దూరం పెట్టారా.?
- కూటమిలో నేతలు ఎక్కువ...కలసికట్టు తక్కువా.?
- వైసిపి కి కలసిరానున్న మున్సిపల్ ఎన్నికలు.
- కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థి 50 లక్షలు ఖర్చు పెట్టగలరా.?
- కూటమిని దెబ్బతీయనున్న ఆ రెండు సామాజిక వర్గాలు.
- మున్సిపల్ ఎన్నికల్లో కూటమికి అడుగడుగునా కష్టాలే.
- నంద్యాలలో కూటమి నేతల మధ్య దూరం...
- వైసిపి కలసిరానున్న మున్సిపల్ ఎన్నికలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగరా మోగనున్నట్లు ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది.జనవరిలో మున్సిపల్ ఎన్నికలు,పలితాలు ఉంటాయని తెలియడంతో నంద్యాలలో మున్సిపల్ ఎన్నికల వీధి రోజు ,రోజుకు పెరిగిపోతుంది.పెద్ద,పెద్ద నాయకులు ఎన్నికల్లో విజయానికి రాజకీయ తంత్రాలు మొదలుపెడుతున్నారు.నేతలు నంద్యాలలోనే మకాం వేస్తూ ఎన్నికల వ్యూహాన్ని మొదలు పెట్టారు.గత 20 ఏళ్లనుంచి కాంగ్రెస్,వైసిపి పార్టీలకు చెందిన వారే మున్సిపల్ పీఠం దక్కించుకున్నారు.కూటమి ప్రభుత్వంలో జరిగే మున్సిపల్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.కూటమి నేతలు కలసికట్టుగా లేకపోవడంతో వైసిపి కి కలిసివస్తుంది.కూటమి లో నేతలు ఎందరో ఉన్నా వారి మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది.రాష్ట్రంలో భారీ మెజార్టీ కూటమి ప్రభుత్వనీ ప్రజలు అందించినా,నంద్యాలలో కూటమి ప్రభుత్వం అంటేనే ప్రజలు విరక్తిచెందే విధంగా పాలన కొనసాగుతుంది.కూటమి ప్రభుత్వానికి అహర్నిశలు కృషి చేసిన నాయకులను అధికారం వచ్చినా తర్వాత నేతలు పట్టించుకోకపోవడంతో ఎవరికి వారే యమునా తీరులా ఉన్నారు.ఎన్నికల్లో నాలుగు నెలలు పార్టీ ఆదేశాల మేరకు ఎవరి స్థాయికి తగ్గ వారు ప్రచారాలు చేసి అంటే విజయానికి కృషిచేశారు.నాయకు ఎందరో సొంత ఖర్చులు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా చివరికి పిలుపుకు కూడా నోచుకోలేకపోతున్నారు.కూటమి నేతలు కలిసికట్టుగా లేకపోవడంతో మున్సిపల్ ఎన్నికలు వైసిపి కి కలిసివస్తాయి అనడానికి సందేహం లేదు.మరో వైపు రెండు బలమైన సామాజిక వర్గాలను దూరం పెట్టడం,దాడులు ,కేసులు తదితర అంశాలు కూటమికి భారీగా దెబ్బ పడనుంది.కూటమిలో కౌన్సిలర్ గా పోతే చేసే అభ్యర్థులు దాదాపు 40 లక్షలు ఖర్చుపెట్టే వారు కనుచూపు మేరలో లేరని తెలుస్తోంది.కూటమి నేతలు అందరూ కలిస్తే పెద్ద సమస్య ఉండదు కానీ ,అలాంటి పరిస్థితులు నంద్యాలలో కనిపించడం లేదు.వివరాల్లోకి వెళితే ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నగరా మ్రోగించింది.జనవరిలో మున్సిపల్ ఎన్నికలు,ఫలితాలు ఆ నెలలో ఉంటాయని తెలుస్తోంది.ఈ నేపధ్యంలో నేతలు తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి వ్యూహాలు రచిస్తున్నారు.కూటమి నేతల్లో సఖ్యత లేకపోవడంతో వైసిపి కి విజయం నల్లేరు మీద నడకలా మారిపోయింది.నంద్యాల తెలుగుదేశం పార్టీలో ఉద్దండ నాయకులు ఉన్నా కలసికట్టు లేకపోవడం మున్సిపల్ ఎన్నికల్లో భారీగా పరాజయం పొందనున్నారు.వైసిపి ప్రభుత్వంతో విసిగిపోయిన ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించారు.గత ఎన్నికల నుంచి నాయకుల్లో విభేదాలు ఉన్నా అధిష్టానం ఆదేశాలను




పాటించి అభ్యర్థి విజయానికి సైనికుల్లా పనిచేశారు.మణి ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,మాజీ విత్తనాభివృద్ధి చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి,మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి,న్యాయవాదులు రామచంద్ర రావు, తులసిరెడ్డి,మౌలానా ముస్తాక్ అహమ్మద్ లు పరి విజయానికి కృషిచేశారు.పార్టీ విజయం సాధించిన తర్వాత నేతలను దూరం పెట్టడంతో వారి సైతం దూరం,దూరంగా ఉన్నారు.మున్సిపల్ ఎన్నికలు ప్రతి నాయకుడు చాలెంజ్ గా తీసుకుంటారా,మనకెందుకులే అనుకుంటారా తెలియాల్సి ఉంది. మరో వైపు పేరుకే కూటమి కానీ ఎన్నికల నుంచి నేటి వరకు బిజెపి నాయకులను కలుపుకొని పోకపోవడంతో ఆ పార్టీ నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుకోవాలని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కన్నేశారు.ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి. ఎన్.మాధవ్ నంద్యాల పర్యటనలో సైతం మున్సిపల్ ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తామని చెప్పడం రాజకీయంగా సంచనలం రేకెత్తిస్తుంది.ఈ నేపథ్యంలోనే జన సేన పార్టీలో ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు భవనాసి వాసు( శ్రీనివాసులు) పార్టీలో చేరడం సంచనలం గా మారింది.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నడు లేనివిధంగా ఆర్యవైశ్యులపై దాడులు అధికం కావడంతో ,వారిని ఎదురించలేకపోయినా మున్సిపల్ ఎన్నికల్లో సైలెంట్ గా తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.నంద్యాలలో మైనార్టీ,బలిజ,ఆర్యవైశ్య సామాజిక వర్గాలు వరుస స్థానాల్లో ఉన్నాయి.బలిజ వర్గీయులను కూడా ఎన్నికల్లో అందు సరుకులా వాడుకొని ఓట్లు వేయించుకుంటే తప్ప పదవులు ఇవ్వకుండా దూరం పెడుతున్నారు.ఇల్లు గడుస్తున్న సరైన పదవులు రాకపోవడంతో వారు సైతం కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి సిద్ధం అవుతున్నారు.కూటమి ప్రభుత్వ విజయానికి సహకరించిన నేతలు ఎక్కడా కనిపించకపోవడంతో ప్రజలకు తెలిసిపోయింది.వాడుకొని వదిలివేయడం పరిపాటే అని మరో మారు నిజమైందని తెలుసుకున్నారు.ఎన్నికల్లో ఓటమి పాలైన శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి వర్గంలో సైతం లుకలుకలు మొదలయ్యాయి.గెలుపు ఓటములు సహజమైన కార్యకర్తలకు దూరంగా ఉంటూ నెలకు ఒకసారి మాత్రమే రావడంతో పార్టీలో ఉన్నవారు జీర్ణించుకోలేకపోతున్నారు.ఎన్నికల్లో ఓటమి చెందినప్పటినించి కార్యకర్తలు,నాయకులకు సరిగ్గా అందుబాటులో లేకపోవడం,మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి నష్టపోయామే తప్ప లాభపడిందని లేదని కొందరు చెప్పుకోవడం విశేషం.కనుసైగ పాలనలో సాగిందని ఎన్నికలు వద్దు బాబోయ్ అని కొందరు చేతులు ఎత్తే పరిస్థితి.కూటమి నేతల్లో సఖ్యత లేకపోవడంతో కలిసివస్తుంది కొందరు భావిస్తున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కనీసం 40 లక్షలు ఖర్చు పెడితే కానీ విజయానికి గ్యారెంటీ లేదు.కూటమిలో నేతలు ఎడమొహం, పెడ మొహం,రెండు సామాజికవర్గాల్లో వ్యతిరేకత కూటమికి భారీ నష్టం కలిగించనుంది.కూటమి,వైసిపి నాయకులు అందరితో కలసికట్టుగా ఉంది,కార్యకర్తలకు అందుబాటులో ఉంటేనే విజయం సాధిస్తారు.ఆర్యవైశ్యులు,బలిజ సామాజిక వర్గాలు ఎలాగైనా తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఎంత ఖర్చు పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నారు.అందరి మనసుల్లో తలెత్తుతున్న ప్రశ్న మున్సిపల్ ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేస్తారా లేదా అన్న ప్రశ్న అందరి మదిలో మెదులుతుంది.వైసిపి నేతలు మాత్రం మంచి జోష్ లో కనిపిస్తున్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న 44మంది నంద్యాల వాసులు

### తమవారిని రప్పించాలంటూ మంత్రి ఫరూఖ్‌కు వినతి -వెంటనే అధికారులతో మాట్లాడిన మంత్రి ఫరూక్

**నంద్యాల సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి** ::నేపాల్‌లో 'జెన్‌జీ' ఉద్యమం తీవ్ర ఉద్రిక్తతలు, విధ్వంసానికి దారి తీసింది.. నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ.. అక్కడ చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుండగా.. ఈ సమయంలో.. ఏపీకి చెందిన మరో 44మంది టూరిస్టులు అక్కడ చిక్కుకున్న వార్తలు కలవరపెడుతున్నాయి.. నంద్యాల నుండి ముక్తినాథ్ యాత్రకు వెళ్లి , నేపాల్ లో చిక్కుకున్నారు 44 మంది యాత్రికుల బృందం.. దీంతో, మంత్రి ఫారూఖ్ ను యాత్రికుల కుటుంబ సభ్యులు ఆశ్రయింయారు.. వెంటనే హోంమంత్రి అనిత , జిల్లా కలెక్టర్ రాజకుమారితో మాట్లాడిన మంత్రి ఫరూక్.. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.. ఇక, 14వ తేదీన యాత్రికులను రప్పించడానికి ఏర్పాట్లు- చేశారు కలెక్టర్ రాజకుమారి.. అయితే, షోలే ట్రావెల్స్ ద్వారా 3వ తేదీన 12 రోజుల ముక్తినాథ్ యాత్రకు బయలుదేరి వెళ్లింది 44 మంది భక్తుల బృందం.. ఈ టీమ్‌లో నంద్యాల, కర్నూలు, ప్రొద్దుటూరు, పోరుమామిళ్ల, సున్నిపెంటవాసులు ఉన్నట్టుగా చెబుతున్నారు.. నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో.. రాజధాని ఖాట్మాండ్ లో రెండు రోజులుగా రూమ్‌లకే పరిమితమయ్యారు యాత్రకులు.. మొత్తంగా మంత్రి ఫారూఖ్ చొరవతో యాత్రికులను రప్పించడానికి ఏర్పాట్లు- జరుగుతున్నాయి.. రేపు ఖాట్మాండ్ నుండి నేపాల్ - ఇండియా సరిహద్దుల్లోని భైరవ్ ప్రాంతానికి విమానంలో బయలుదేరనున్నారు యాత్రికులు.. అక్కడినుండి వోల్వా బస్సులో యూపీలోని గోరకపూర్ కు , అక్కడి నుండి విమానంలో హైదరాబాద్ కు వస్తారు.. ఈ నెల 14వ తేదీ సాయంత్రం హైదరాబాద్ చేరుకోనుంది యాత్రికుల బృందం.. యాత్రికులు క్షేమంగా ఉన్నారని , కుటుంబ సభ్యులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఫరూఖ్ అన్నారు ..

-------

## రుషికొండపై 500 కోట్లు తగలేసారు

### ఆడబ్బుతో మెడికల్ కాలేజీలు పూర్తయ్యేవి

### జగన్ ఫ్రస్టేషన్‌లో విమర్శలు: గంటా



**విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టారని, ఆ ఖర్చు మెడికల్ కాలేజీలపై పెట్టి ఉంటే అవి పూర్తయ్యేవని టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.. వైకాపా ఐదేళ్ల పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధం అన్నారు.. విశాఖ ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గంటా మాట్లాడారు. గత ప్రభుత్వం కంటే అధిక మొత్తంలో పింఛను అందిస్తున్నామని వెల్లడించారు. దివ్యాంగులకు పింఛను పెంచి ఇస్తున్నాం. విశాఖకు పెద్ద ఎత్తున ఐటీ- పరిశ్రమలు వస్తున్నాయి. నేపాల్‌లో తెలుగువాళ్లు చిక్కుకుంటే మంత్రి నారా లోకేశ్ నిరంతరం పర్యవేక్షించి వారిని రాష్ట్రానికి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టారని గంటా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి వైఎస్ జగన్ ఫస్ట్రేషన్‌కు గురవుతున్నారని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వైకాపా కేవలం 11 సీట్లకు పరిమిత మవడంతో ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లను జగన్ బెదిరిస్తున్నారని.. ఆయన మానసిక పరిస్థితిపై అనుమానం ఉందని వ్యాఖ్యానించారు. అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్.. సూపర్‌హిట్ సభ విజయవంతమైంది. చెప్పిన మాట చేసి చూపిస్తే ఎలా ఉంటు-ందో చెప్పేందుకు ఆ సభ ఉదాహరణ. జగన్ తీరు దారుణంగా ఉంది. సీఎం, హోం, వ్యవసాయ మంత్రులపై ఇష్టారీతిన ఆయన మాట్లాడారు. జగన్ ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. 18 సీట్లు- వస్తే తప్ప ఆ హోదా రాదు. వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు- కూడా రావు. వైకాపా హయాంలో నర్సీపట్నంలో వైద్యకళాశాలను కేవలం 8 శాతమే పూర్తిచేశారు. పార్టీ కార్యాలయాలు తప్ప జగన్ ఇంకేమీ నిర్మించలేదన్నారు.

## మెడికల్ కాలేజీలు కట్టకుండానే ప్రచారం

### పిపిపి పద్ధతిలోనే కళాశాలల నిర్వహణ తేల్చి చెప్పిన సిఎం చంద్రబాబు

### టెండర్లను రద్దుచేసే అధికారం లేదన్న సత్యకుమార్

**అమరావతి, సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :**
జగన్ మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని చెబుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని .. పీపీపీ పద్ధతిలోనే చేపడుతున్నామన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, నిర్వహణ ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. బెదిరిస్తే బెదిరిపోయే పరిస్థితి లేదని తెలిపారు. ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో 8 ఏళ్లు కరవు ఉండేదన్నారు. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం.. కానీ నీళ్లు ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారిందన్నారు. గోదావరి జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్‌డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. హార్టీకల్చర్ సాగు వల్లే ఇది సాధ్యమైందని గుర్తు చేశారు. వృథా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. ఇదిలావుంటే గతంలో జగన్ శంకుస్థాపన చేసిన వైద్య కళాశాలలన్నీ పునాదుల దశలోనే ఉన్నాయని, మొండి గోడల మధ్య వైద్య విద్యార్థులు చదువుకుంటారా? అని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. పునాదుల దశలోనే వైద్య కళాశాలలు ఉంటే.. అడ్మిషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో.. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు



చేస్తున్న విమర్శలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. నోటికొచ్చినట్లు- జగన్ అబద్ధాలు చెబుతున్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.5,800 కోట్లు- అవసరం. కానీ, ఐదేళ్లలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1,450 కోట్లే. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావట్లేదు. ఈ విధానంలో వైద్య కళాశాలలు నిర్మించి, మౌలికవసతులు కల్పిస్తారు. నిర్వహణ మొత్తం ప్రభుత్వమే చేపడుతుంది.

# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !

**సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :**
ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు.
వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కోక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే



సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ద రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

# సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అమలుచేసి చూపాం -పురపాలక శాఖమంత్రి నారాయాణ వెల్లడి

విజయవాడ, **సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేసేశామని మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లను సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ భారత్‌కు అనుగుణంగా స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఏర్పా-టైందని తెలిపారు. స్వచ్ఛమైన తాగు నీరు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్రజలకు ఎంతో కీలకమైందని చెప్పారు.రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇప్పటికే సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేశామన్నారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు- వివరించారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను ఏడాదిలోగా తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని వెల్లడించారు.



ఇప్పటివరకూ 81 లక్షల టన్నుల చెత్త తొలగించినట్లు- చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్ అక్టోబర్ రెండో తేదీకి ముందుగానే 85 లక్షల టన్నుల వేస్ట్‌ను తొలగిస్తామని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశాలతో మున్సిపాలిటీ-ల్లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. రాష్ట్రంలో 10 వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్‌లు ఏర్పాటు- చేయాలని 2014లో నిర్ణయించినట్లు- గుర్తుచేశారు. ఇప్పటికే ఉన్న రెండు ఎ÷-లాంట్లకు అదనంగా త్వరలో కొత్తగా ఆరు ఎ÷-లాంట్ల నిర్మాణాలు ప్రారంభం కానున్నాయని వివరించారు. ఈ ఎ÷-లాంట్లు- అందుబాటు-లోకి వస్తే ప్రతి
రోజూ వచ్చే 7000 టన్నుల చెత్తలో 6500 టన్నుల చెత్త విద్యుత్‌గా మారిపోతుందన్నారు. అదే జరిగితే దేశంలోనే ఏపీ నెంబర్ వన్ అవుతుందని చెప్పుకొచ్చారు.
రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటి నుంచి వచ్చే నీటిని ట్రీ-ట్‌మెంట్ ఎ÷-లాంట్ల ద్వారా ట్రీ-ట్ చేసి బయటకు పంపిస్తామన్నారు. మున్సిపాలిటీ-లు, పంచాయతీల్లో డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు- పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ 100 శాతం స్వచ్ఛమైన తాగు నీరు కుళాయిల ద్వారా అందిస్తామని ప్రకటించారు. కార్పోరేషన్ బోర్డు చైర్మన్, డైరెక్టర్లు, అధికారులతో కలిసి స్వచ్ఛ ఏపీ దిశగా పని చేస్తారని కోరుకుంటు-న్నట్లు- నారాయణ చెప్పారు.

# విశాఖవాసుల కొంగుబంగారం కనకమహాలక్ష్మి అమ్మవారు



విశాఖపట్టణం **సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** శరన్నవరాత్రుల్లో విశాఖ శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడతారు. విశాఖవాసుల కొంగుబంగారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు. ఉత్తరాంధ్ర వాసులకే గాక సకల తెలుగు జనావళికి సత్యం గల తల్లిగా, కల్పవల్లిగా కోరిన వరాలిచ్చే అమృతమూర్తిగా భాసిల్లుతోంది. బంగారం కొన్నా వెండి కొన్నా తమ ఇంట వివాహ వేడుకలు జరుగుతున్నా బిడ్డ పుట్టినా విశాఖ ప్రాంతవాసులు ఆ విశేషాన్ని కనకమహాలక్ష్మికి నివేదించి, ఆశీస్సులు అందుకోవడం ఇక్కడి ఆచారం. ఇది గోపురం లేని గుడి. మూలవిరాట్టుకు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత. ఏ వేళలో అయినా దర్శించుకునేందుకు వీలుగా 24 గంటలూ తెరిచి ఉంచే ఆలయం ఇది. ఈ అమ్మవారిని సేవించుకున్నా, స్మరించుకున్నా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం.
కనకమహాలక్ష్మి అమ్మవారు ఈ ప్రాంతాన్ని పాలించిన విశాఖ రాజుల ఇలవేల్పు. ఆమె నెలకొన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు విశాఖ రాజుల కోటబురుజు ఉండేదని, అందుచే తల్లి ఉన్న ఈ ప్రాంతాన్ని బురుజుపేటగా పిలుస్తున్నారు. కనకమహాలక్ష్మి ఆలయం మొదటి నుంచీ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే ఉంది. 1912 కాలంలో వీధి వెడల్పు చేస్తున్నప్పుడు అమ్మ వారి విగ్రహం కదపకుండా వీధి మధ్యలోనే ఉంచేసినా 1917లో రోడ్డు మధ్యభాగం నుంచి 30 అడుగుల దూరంలో ఒక మూలగా జరిపారు. అప్పుడే విశాఖలో ప్లేగు వ్యాధి ప్రబలింది. దీంతో ప్రజలు భయభ్రాంతులై అమ్మవారి విగ్రహాన్ని కదిలించడం వల్లే ఈ విపత్తు జరిగిందని భావించి అమ్మవారి విగ్రహాన్ని యథాస్థానంలోకి చేర్చారు. దాంతో ప్లేగు వ్యాధి తగ్గి జనం స్వస్థత చెంది ఇదంతా అమ్మవారి మహాత్మ్యం వల్ల జరిగిందన్న ప్రగాఢ విశ్వాసం ప్రబలింది. అప్పటి నుంచి ప్రజలు అమ్మవారికి ఇతోధికంగా పూజలు చేయడం ప్రారంభించారు. కాగా, ఈ గుడికి పైకప్పు కట్టడానికి జరిగిన ప్రయత్నాలు సఫలం కాలేదు. అంటే అమ్మకు అది ఇష్టం లేదని గ్రహించి ఆ తర్వాత ఆ ప్రయత్నాలను విరమించారు. అమ్మ సకల జనులకు అందు బాటులో ఉంటుంది. కనుకనే పూజలు చేసుకోవడానికి వచ్చిన భక్తులు ఎవరికి వారే అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి నివేదించి సేవించుకొనే సంప్రదాయం ఉంది. ముఖ్యంగా స్త్రీలు అమ్మను ఐదవతనాన్ని ఇనుమడింప జేసే దేవతామూర్తిగా భావిస్తారు. అమ్మవారికి గురువారం ప్రీతికరమైన రోజు. ఆ రోజున తెల్లవారినది మొదలు రాత్రి వరకు అమ్మను దర్శించి పసుపు, కుంకుమలతో పూజించి నారికేళం సమర్పించడానికి వచ్చే భక్తులకు అంతుండదు.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

## అన్ని రకాల ఎరువులు సరిపడా నిల్వలు

## మరోమారు స్పష్టం చేసిన అచ్చన్నాయుడు



విజయవాడ **సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోమారు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అచ్చెన్నాయుడు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉందని తెలిపారు. వివిధ పోర్టుల నుండి మరియు తయారీ సంస్థల నుండి 29,236, మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు రవాణా దశలో ఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీ సంస్థల ద్వారా రాష్ట్రానికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదన్నారు.

# హ్యూమన్ ట్రాఫికంగ్ అండ్ బాండెండ్ లేబర్

## మీడియా అకాడమీ ఆధ్వర్యంలో 16న వర్క్ షాప్

హైదరాబాద్ **సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :**
తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈనెల 16న మంగళవారం ఉదయం 10:00 గంటలకు 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేసారు. ఈ వర్క్ షాప్‌లో 'హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్' బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించ నున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ- ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్ షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు 15న మధ్యాహ్నం 1-00 గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు- తమ మొబైల్ నెంబర్ ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977 కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.

# తురకపాలెం సమస్యలపై ప్రత్యేక దృష్టి

## పరీక్షల నివేదికలు రాగానే చర్యలు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

విజయవాడ **సెప్టెంబర్ 12 ఆంధ్ర ప్రగతి :** :తురకపాలెంలో అనారోగ్య సమస్యలు, పలువురి మృతికి గల కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. అక్కడి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామని.. నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వంద పడకల ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. డయేరియాపై ఏపీ ప్రభుత్వ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో ప్రస్తుతం డయేరియా పరిస్థితి అదుపులో ఉందని చెప్పుకొచ్చారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర పర్యటించారు. మెడికల్ క్యాంపులో రోగులతో మంత్రులు సత్యకుమార్, నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడారు. అనంతరం మీడియాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు.తాగునీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ వాటర్‌ను పరీక్షలకు పంపామని వెల్లడించారు. నెగిటివ్ రిపోర్ట్ వచ్చినా తాగునీటి సరఫరా నిలిపి వేశామని చెప్పుకొచ్చారు. బయట నుంచి మినరల్ వాటర్ క్యాన్లతో నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలతో కూడా మాట్లాడి ప్రస్తుత పరిస్థితి గురించి కూడా తెలుసుకున్నామని అన్నారు. ఇంటింటికీ వెళ్లి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు ఇచ్చామని తెలిపారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో 141 మంది డయేరియా (ఉశససరు।శ ఈశ।) బారిన పడ్డారని చెప్పుకొచ్చారు. డయేరియా బారిన పడ్డా అందరికీ చికిత్స చేశామని.. ఇప్పుడు 68 మందికి చికిత్స జరుగుతోందని తెలిపారు మంత్రి సత్యకుమార్ యాదవ్. డయేరియా వల్ల ఎవరూ చనిపోలేదని.. వదంతులు నమ్మొద్దని పేర్కొన్నారు.

# మిరాయ్ వీఎఫ్ఎక్స్ అద్భుతం

## సోషల్ మీడియాలో ప్రశంసలు




తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఫాంటసీ ఫిల్మ్ 'మిరాయ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీని వీఎఫ్ఎక్స్‌పై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉందంటూ నెటిజన్లు చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు. తాజాగా దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ పోస్ట్ పెట్టారు. దీని విడుదలకు ముందు విశ్వప్రసాద్ పలు ఇంటర్వ్యూల్లో ఈ సినిమా వీఎఫ్ఎక్స్‌పై ధీమా వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. తాజాగా సినిమా విడుదలయ్యాక ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. 'మా టీ–మ్‌ను చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. –ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కూడా నేను వీఎఫ్ఎక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాను (ఃసశ ÷ఎఎ÷ృ). ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారు. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజంగా అసాధారణమైన పనిని చేశారు' అంటూ టీ–మ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా విడుదల సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. మూవీ టీ–మ్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. మంచు మనోజ్ కీలక పాత్రలో కనిపించిన ఈ సినిమాకు మంచు విష్ణు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి విజయం సాధించాలని కోరుకున్నారు.



# రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

## నటి మాళవికా మోహనన్ వెల్లడి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ– మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది.ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ–. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు– నిధి అగర్వాల్ మరియు రిద్ధీ కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్లతో వస్తున్న ఈ ఫామిలీ ఎంట్టంల్గ÷నర్‌లో ప్రతి పాత్రకూ ప్రత్యేకత ఉందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు– బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# నిర్మాతలకు తడిసి మోపెడు అవుతున్న వ్యానిటీ ఖర్చు

## బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా ఆసక్తికర కామెంట్స్

ఈ ఆధునిక కాలంలో సినిమా నిర్మించడం మాత్రం నిర్మాతలకు ఖర్చుతో కూడుకున్న పని. నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. మారుతున్న టెక్నాలజీకి, ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా సినిమాలు తెరకెక్కించే నిర్మాతలకు నటీనటులు, ఇతర విషయాల్లో మాత్రం మెయింటైనెన్స్ పెరుగుతూనే ఉంటుంది. నటీనటుల కోసం సాధారణంగా వ్యానిటీ వ్యాన్ల ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అయితే వ్యానిటీ– వ్యాన్ల విషయంలో ప్రత్యేకించి కొందరు స్టార్లు డిమాండ్ చేసే తీరు నిర్మాతలకు తలనొప్పిగా మారుతుందన్నాడు బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా. ఓ పోడ్‌కాస్ట్‌లో సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో వైరల్ అవుతున్నాయి. కొందరు స్టార్ యాక్టర్లు సెట్స్‌లోకి ఆరు వ్యానిటీ– వ్యాన్లలో వస్తారు.



వ్యానిటీ– వ్యాన్ల గురించి చెబుతూ.. ఓ స్టార్ అయితే తన వ్యక్తిగత అవసరాల కోసం మొదటి వ్యాన్‌ను వినియోగిస్తారు (అందులో దిగంబరంగా కూర్చుంటాడు). మరో వ్యాన్ మేకప్, హెయిర్ స్టైయిల్ కోసం వాడుతుంటారు. మూడో వ్యాన్‌ను మీటింగ్స్ కోసం.. నాలుగో వ్యాన్‌ను జిమ్ కోసం పెట్టుకుంటారు. ఇక కొందరు స్టార్లు చెఫ్‌లు పెట్టుకుంటారు. అన్ని వ్యాన్ల కోసం పనిచేసే సిబ్బందికి షెల్టర్‌గా ఆరో వ్యానిటీ– వ్యాన్‌ను పెట్టు–కుంటారన్నాడు సంజయ్ గుప్తా. ఇక ఓ స్టార్ కపుల్ అయితే ఏకంగా సెట్స్‌కు 11 వ్యానిటీ– వ్యాన్లలో వస్తారు. వాళ్లిద్దరూ ఇంట్లో కలిసి భోజనం చేయరు. వాళ్లిద్దరూ భార్యభర్తలు అయినప్పటికీ వారికి విడివిడిగా కిచెన్ వ్యాన్స్ ఉండటం ఆశ్చర్యమేస్తుందన్నాడు సంజయ్ గుప్తా. ఇక ప్రొఫెషనలిజం మెయిం–టైన్ చేయడంలో అమితాబ్ బచ్చన్‌పై ప్రశంసలు కురిపించాడు సంజయ్ గుప్తా. యాక్టర్లు ఆరు వ్యానిటీ– వ్యాన్లను డిమాండ్ చేయడంపై రాకేశ్ రోషన్, ఫరా ఖాన్ గతంలో ఫిర్యాదులు కూడా చేశారని గుర్తు చేశాడు. స్టార్ స్టేటస్‌లో మునిగిపోయే కొందరి నటీనటుల తీరు నిర్మాతలను ఎంతలా ఇబ్బందులకు గురి చేస్తుందో తెలిపేలా సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇపుడు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి..

# సోషల్ మీడియాకు దూరంగా అనుష్క



చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు– ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు– తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషరీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు– కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ –క్రై–మ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది



# నేను కావాలని గ్యాప్ తీసుకోలేదు

## : సంయుక్త మీనన్

'భీమ్లానాయక్', 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' వంటి వరుస విజయాలతో టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న మలయాళీ నటి సంయుక్త మీనన్. కొంతకాలంగా వెండితెరపై కనిపించకపోవడంపై తాజాగా ఆమె స్పష్టత ఇచ్చారు. తాను కావాలని విరామం తీసుకోలేదని, తాను అంగీకరించిన చిత్రాలు పూర్తికావడంలో ఆలస్యం జరగడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని ఆమె సన్నిహిత వర్గాలు అంటున్నాయి. అయితే, ఈ చిన్న విరామాన్ని భర్తీ చేసేలా ఇప్పుడు ఆమె భారీ చిత్రాల లైనప్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.ఈ ఏడాది డిసెంబర్ నుంచి సంయుక్త మళ్లీ తెలుగు ప్రేక్షకులను పలకరించనున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా రాబోతున్న 'అఖండ 2' చిత్రంతో ఆమె రీ–ఎంట్రీ గ్రాండ్‌గా ఉండబోతోంది. ఈ సినిమా డిసెంబర్‌లో విడుదలయ్యే అవకాశం ఉందని బాలకృష్ణ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. ఆ తర్వాత సంక్రాంతి బరిలో 'నారీ నారీ నడుమ మురారీ' అనే రొమాంటిక్ చిత్రంతో సందడి చేయనున్నారు. ఇవే కాకుండా, యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న పౌరాణిక చిత్రం 'స్వయంభు', బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న 'హైందవ' చిత్రాల్లోనూ ఆమె కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతితో ఓ సినిమాలో కూడా ఆమె నటించనున్నట్లు సమాచారం.ఒక్క టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ సంయుక్త తన హవాను కొనసాగించనున్నారు. బాలీవుడ్‌లో 'మహారాజ్ఞి: క్వీన్ ఆఫ్ క్వీన్స్' చిత్రంతో అరంగేట్రం చేస్తున్నారు. అలాగే, మలయాళంలో చాలాకాలంగా నిర్మాణంలో ఉన్న మోహన్‌లాల్–జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లోని 'రామ్' చిత్రం కూడా వచ్చే ఏడాదే విడుదల కానుంది. ఇక లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రాబోతున్న 'బెంజ్' అనే మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులోనూ ఆమె భాగమయ్యారు. ఈ సినిమాలన్నీ 2026 నాటికి విడుదల కానుండటంతో, రాబోయే రోజుల్లో సంయుక్త కెరీర్ మరో స్థాయిలో ఉండనుందని స్పష్టమవుతోంది.